ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 20 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:18



## హెచ్ఐవీపై అవగాహనకు క్యూఆర్ కోడ్ పోస్టర్


**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన తీవ్రతర అవగాహన ప్రచార కార్యక్రమం–2026లో భాగంగా జిల్లా కలెక్టర్ సూచన మేరకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆవిష్కరించారు. మిగతా 2 లో

# వరి సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

## - నీటి సమర్థ వినియోగంతో అధిక దిగుబడులు సాధించాలి

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష







**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

వరి సాగులో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైతులకు సూచించారు. సాంప్రదాయ సాగు పద్ధతుల నుంచి ఆధునిక విధానాల వైపు రైతులు మారాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరి వరహాలు' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌ అండ్ రీప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరి సాగులో నీటిని సమర్థవంతంగా వినియోగించిన రైతులకు ఎకరాకు రూ. 500 చొప్పున ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు.

మిగతా 2 లో

## భగవంతరావు నగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న

## - కేంద్ర మంత్రి బండి సంజయ్

### - భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన కేంద్ర మంత్రి




**వేములవాడ,సెప్టెంబర్,19: ప్ర జాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌లో శనివారం రాత్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వి.వై.సి. బి.జి.ఆర్. యూత్ క్లబ్ సభ్యుల ఆహ్వానం మేరకు రాత్రి 10 గంటల సమయంలో భగవంతరావు నగర్‌కు చేరుకున్న కేంద్ర మంత్రి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. మిగతా 2 లో

# వరి సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. పాత సాగు విధానాలతోనే కొనసాగకుండా శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతను వినియోగించి తక్కువ వనరులతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. అధిక ఉత్పత్తితో పాటు నాణ్యమైన పంటను పండించి ప్రపంచ మార్కెట్‌తో పోటీపడే స్థాయికి వ్యవసాయ ఉత్పత్తులను తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.కరీంనగర్ ప్రాంతంలో సుమారు 60 వేల ఎకరాల్లో రైతులను సాంప్రదాయ వరి సాగు నుంచి ఆధునిక సాంకేతిక పద్ధతుల వైపు మళ్లించేందుకు సౌ అండ్ రీప్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రైతులను ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న పాత పద్ధతుల నుంచి కొత్త విధానాలకు మార్చడం అంత సులభం కాదని, ఈ స్థాయిలో మార్పు తీసుకురావడం గొప్ప విషయమని తెలిపారు.వరి సాగులో నీటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా వృథాను అరికట్టడంతో పాటు పంటకు అవసరమైన సమయంలో తగిన మోతాదులో నీటిని అందించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రీయ సాగు విధానాలను పాటించడం ద్వారా పంట దిగుబడులను పెంచడంతో పాటు చీడపీడలను నియంత్రించవచ్చని తెలిపారు.ఆధునిక సాగు పద్ధతులతో విజయవంతమైన రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో







పంచుకోవాలని కలెక్టర్ కోరారు. విజయవంతమైన సాగు విధానాలను విస్తృతంగా ప్రచారం చేసి మరింత మంది రైతులు వాటిని అనుసరించేలా వ్యవసాయ శాఖ, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, సౌ అండ్ రీప్ సంస్థ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భగవంతరావు నగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా యూత్ క్లబ్ సభ్యులు, స్థానికులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి పూజల్లో పాల్గొన్నారు.కేంద్ర మంత్రి వెంట వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ, జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మామిండ్ల లక్ష్మీరాజం, నామాల కమలాకర్, అన్నం నర్సయ్య, రాజేందర్ తదితరులు ఉన్నారు.అలాగే వి.వై.సి. బి.జి.ఆర్. యూత్ క్లబ్ సభ్యులు మామిండ్ల జలంధర్, శ్రీధర్, శ్రీకాంత్, సాగర్, మూర్తి, నితీష్, శివయాదవ్, శివ, వర్షిత్, సాయి పండు, అభిగౌడ్, సంతోష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. భగవంతరావు నగర్ మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## హెచ్‌ఐవీపై అవగాహనకు క్యూఆర్ కోడ్ పోస్టర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై సందేహాలు, ప్రమాద స్థాయిని తెలుసుకునేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్‌ను యువత అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవీ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ విజయ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఐసీటీసీ కౌన్సిలర్ జి.శంకర్, ఎస్‌ఎస్‌కే సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు సుమారు 40 మంది పాల్గొన్నారు.



## జక్కుల చెరువు గిద్ద చెరువు వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గిద్ద చెరువు జక్కుల చెరువు సమీపంలో నవరాత్రి వినాయక నిమజన ఏర్పాట్లను పరిశీలించి గ్రామ సర్పంచి ఎలగందుల నరసింహులు అక్కడ ఉన్న పరిస్థితుల పైన ఆరా తీశారు .అదేవిధంగా రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జక్కుల చెరువు ప్రాంతంలో వినాయక నిమజ్జల ఏర్పాట్లను పరిశీలించిన ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఎస్సై రమేష్ గ్రామ సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ పాలకవర్గం ఏర్పాట్లను పరిశీలించారు.



## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరింత ప్రత్యేక నిఘా

### - తెలంగాణ చౌక్,మంచిర్యాల చౌరస్తాలో ఔట్‌పోస్ట్‌లు ప్రారంభం

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):



నగరంలో ట్రాఫిక్‌ను మరింత క్రమబద్ధీకరించడంతో పాటు ప్రయాణికులు, వాహనదారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ చౌక్,మంచిర్యాల



చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర పర్యవేక్షణకు ఇవి కీలకంగా పనిచేస్తాయని తెలిపారు.నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కరించేలా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.ప్రయాణికులు,వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రద్దీ సమయాల్లో ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్,అంజయ్య, సబ్‌ఇన్స్పెక్టర్లు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం

చొప్పదండి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):



రాబోవు గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై చొప్పదండి ఎంపీడీవో కార్యా లయంలో శనివారం సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి లు నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.నిమజ్జన ప్రాంతాల ఎంపిక, ఎస్సారెస్పీ కాలువకు నీళ్లు రాకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నిమజ్జనం ప్రాంతంలో మట్టి లెవెలింగ్, లైటింగ్ ఏర్పాట్లపై సూచనలు అందించారు.విగ్రహాలను త్వరగా తీసి, త్వరగా నిమజ్జనం పూర్తి చేయాలని, డీజే ల వాడకంపై నిషేధం ఉందని స్పీకర్లు సరియైన మోతాదులో సౌండ్ పెట్టుకుని ఉపయోగించాలని పోలీసులు సమావేశంలో సూచించారు.విగ్రహ తరలింపు వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం సేవించి బండి నడపరాదన్నారు.ఎత్తైన విగ్రహాలు తరలించేటప్పుడు విద్యుత్ శాఖ సహాయం తీసుకోవాలని, అలాంటి విగ్రహాలు గల్లీ ల్లో వెళ్లకుండా మెయిన్ రోడ్ పైన వెళ్లాలని చెప్పారు.విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు, పెద్దవారు మాత్రమే నీటి వద్దకి వెళ్లాలని,పిల్లలు, మహిళలను తీసుకువెళ్లరాదని పేర్కొన్నారు. విగ్రహాలు వరస క్రమంలో నిమజ్జనానికి తరలించాలని, ఓవర్ టేక్ చేయటం, ముందు వెళ్లే విషయంలో గొడవలు పెట్టుకోవద్దని అన్నారు. సమావేశంలో ఎస్సై నరేష్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల రావు, ఏ ఈ చంద్రయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ముస్తాబాద్, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):

ముస్తాబాద్ మండల్ పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ అభివృద్ధి, నిర్మాణ పనులకు మంజూరైన రూ.28.50 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, ఆత్మ కమిటీ సిరిసిల్ల డివిజన్ చైర్మన్, సెస్ డైరెక్టర్, ముస్తాబాద్ మండల ఎస్సై, మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.మార్కెట్ కమిటీ కార్యాలయ అభివృద్ధి పనులతో రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు కార్యాలయ అభివృద్ధికి ఈ నిధులు వినియోగిం చనున్నట్లు పేర్కొన్నారు.



## పండుగల సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత ఆత్మీయతను పెంపొందిస్తాయి

### - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.

శనివారం రోజున వేములవాడ పట్టణంలో పలు యూత్ ల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు చైర్మన్ మాట్లాడుతూ గణనాథుని భక్తితో పూజించడంతో పాటు ప్రతిరోజు అన్నదానాలు నిర్వహించడం చాలా సంతోషకరమని యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం చాలా అభినందనీయమని వారన్నారు.పండుగలు కేవలం ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ సేవకు వేదికలుగా నిలవాలని యువత లో సేవా భావం మరింత పెంపొందితే సమాజానికి సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు,పలు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కోనరావుపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

**కోనరావుపేట,సెప్టెంబర్.19 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్దలతో పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. వినాయకునికి మహిళలు పూలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసం

**చొప్పదండి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 1 లో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తల్లులకు పోషణ ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. తల్లులు కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లు లక్ష్మీ ,శైలజ, అమృత, మనీషా, సరోజ, ఐకెపి సీఏ తార, సీసీ చంద్ర నారాయణ పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన పలు సంఘాల నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్. సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి. గజమాలవేసి శనివారం రోజున .ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సంఘం నాయకులు. ఎంఆర్పిఎస్ నాయకులు. ఆర్.జి.ఐ చట్టం తదితర సంఘాల నాయకులు. నివాళులర్పించారు. ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలను పలువురు. కొనియాడారు .ఈ కార్యక్రమంలో. తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల కొండ పై అనంతారం చిన్నారి కళా ప్రదర్శన





**ఇల్లంతకుంటసెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మూల ఆరాధ్య తిరుమల కొండ పై తన నృత్య కళ ప్రదర్శన తో చూపరులను ఆకట్టుకుంది.తిరుమల తిరుపతి బ్రాహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు రెండో రోజు స్వామి వారు సింహావాహనం పై మారవిధుల్లో ఊరేగుతున్న సమయం లో తిరుపతి సంగీత కళా నృత్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన లో సిద్దిపేట జిల్లా కు చెందిన హిమగిరి అకాడమీ తరుపున 23 మంది చిన్నారులు పాల్గొని భక్తులను సాంప్రదాయ నృత్యం తో ఆకట్టుకున్నారు.తిరుమల కొండ పై తమ కూతురు నృత్య ప్రదర్శన పట్ల ఆరాధ్య తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.నృత్య ప్రదర్శన లో ప్రతిభ చాటుతున్న తమ గ్రామ చిన్నారి మరింత ప్రతిభ చూపి గొప్ప స్థాయి కి ఎదగాలని గ్రామస్తులు కోరారు నృత్య ప్రదర్శన గావించిన కళాకారులకు టీ టీడి తరుపున స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా లతో సత్కరించారు.

## పత్తిపాకలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**ధర్మారం,సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్):**

పత్తిపాక గ్రామంలో వినాయక ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు,కుంకుమార్చన నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు,వేద మంత్రోచ్చారణలతో ఆలయ పరిస రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన మహిళలు, గ్రామస్తులకు యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



## వీణాధరి పాఠశాలలో క్రికెట్ ప్రాక్టీస్ నెట్ ప్రారంభం

- క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులను ప్రోత్సహించాలి

- చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి

**చొప్పదండి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

చొప్పదండిలోని స్థానిక వీణాధరి హైస్కూల్ క్రీడా మైదానంలో విద్యార్థుల కోసం నిర్మించిన క్రికెట్ ప్రాక్టీస్ నెట్‌ను ఎస్ఐ నరేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులతో క్రికెట్ గురించి మాట్లాడి, వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముచ్చర్ల గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: డీసీపీ బి. రామ్‌రెడ్డి





**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. నిర్ణయించిన మార్గాలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శోభాయాత్రలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

**మినీ ట్యాంక్‌బండ్ వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన**

సమావేశం అనంతరం డీసీపీ బి. రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా బారికేడింగ్, లైటింగ్, పోలీస్ బందోబస్తు, విద్యుత్ భద్రత వంటి అంశాలపై సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా రక్షణ చర్యలు, సిబ్బంది, అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీసీపీ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

## - ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపీ గొట్టె భూపతి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఎరువుల కర్మాగారంతో పాటు అనేక భారీ పరిశ్రమలకు కేంద్రంగా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ పరిశ్రమలతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో పనిచేసేందుకు తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంతో మంది ఉద్యోగులు, కార్మికులు ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని తెలిపారు. దశాబ్దాలుగా పరిశ్రమలను నమ్ముకుని ఇక్కడే నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్న కుటుంబాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికుల పిల్లలు ఉన్నత విద్య కోసం ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థల్లో చేరాల్సి వస్తోందని, అందుకు ప్రధానంగా ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని భూపతి తెలిపారు. కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని పరిశ్రమలు, సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖనిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేసే అంశంపై దృష్టి సారించాలని ప్రధాని నరేంద్ర మోదీని మాజీ ఎంపీ



Cell .No 9440003183

GOTTE BHUPATHY
EX MEMBER OF PARLIAMENT-(LOK SABHA)
H. No 7-2- 384, Mankammathota, Karimnagar District-505001, (T.S)

Date:- 15-09-2026

To
The Hon'ble Prime Minister of India
Shri Narendra Modi ji,
Lok Sabha

Dear Sir,

Sub:- Peddapally Parliamentary Constituency - Establishment of a Central University at the focal point of the industrial area of the Constituency - Req - Reg.

I deem it a privilege to bring to your notice that the major industrial belt of the Peddapally Parliamentary Constituency comprises Singareni Collieries, Ramagundam (NTPC), Fertilizer City (Godavarikhani). It is learnt that the majority of children of the families of labourers working in the Singareni Collieries, NTPC and Fertilizer City have been deprived of higher education over the decades. Children of the labour families in this area can't afford to join the private colleges and institutions. Because they are poor, downtrodden and belong to SC, ST and OBC categories. As such higher education is not accessible to them.

In the light of the above situation, I request you to establish a Central University to cater the higher education needs of these industrial towns.

With best regards,

Yours Sincerely,

GOTTE BHOOPATHY
Ex-MP, Peddapally
Telangana State.

గొట్టె భూపతి కోరారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బొట్లవనపర్తిలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**ధర్మారం, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

బొట్లవనపర్తి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ యాదవ్ లబ్ధిదారులకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటపలుకుల సత్యనారాయణ, జీపీఓ వెంకటేష్, వార్డు సభ్యులు గంగారపు రాజలింగు, రెడపాక పుష్పలత, వినోద్ కుమార్,రెడపాక శారద, శంకర్,రెడపాక లక్ష్మణ్, ఆకారి అనిల్, ఓట్ల విజయ, లక్ష్మిమూర్తి, సిరికొండ మమత, శ్రీనివాస్, దరవేని నర్సయ్య, రేషన్ డీలర్ దరవేని ఓదెలు,కారొబార్ రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల ఇన్‌చార్జిగా అంబాల నరేష్ మాదిగ

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి)**



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సుల్తానాబాద్ మండల ఇన్‌చార్జిగా అంబాల నరేష్ మాదిగను నియమించినట్లు ఎంఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని చెన్నూరి శ్రీనివాస్ మాదిగ సూచించారు. మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీని బలోపేతం చేయాలని అంబాల నరేష్ మాదిగను కోరారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని అంబాల నరేష్ మాదిగ తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆశయాల సాధనకు, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పెరికసాగర్ పలువురు పాల్గొన్నారు.



# చామనపల్లిలో గ్రామసభ

**ధర్మారం, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

మండలంలోని చామనపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు సభ దృష్టికి తీసుకురాగా, వాటిపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్, ఉపసర్పంచ్ తిగుళ్ల కవిత సతీష్ రెడ్డి, వార్డు సభ్యులు బుసరాజుల శ్రీనివాస్, బేధగం హరిక అంజయ్య, నిట్టు లక్ష్మి రాయలింగు, తిగుళ్ల రవళి కిరణ్, దాసరి సాగర్, ఏఎన్ఎం జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ సుందరగిరి చందు, మహిళా సంఘం అధ్యక్షురాలు జుంజూపల్లి అనురాధ, ఆశా వర్కర్ దాసరి సరోజన, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## -పిల్లల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన అవసరం:

## - జడ్జి సునీత కుంచాల



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. పిల్లల హక్కులు, పోక్సో చట్టంపై ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె. స్వప్నరాణి, డీసీపీ బి. రామ్‌రెడ్డి ప్రారంభించారు. పిల్లలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో ఎక్కువ సమయం గడుపుతారని, తమ సమస్యలను వారితో పంచుకునే అవకాశం ఉంటుందని జడ్జి తెలిపారు. లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టేందుకు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల్లో ప్రవర్తనా మార్పులను గుర్తించి, సమస్యలను ముందుగానే పరిష్కరించాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని డీసీపీ రామ్‌రెడ్డి సూచించారు. అనుమానాలు లేదా సంకేతాలు కనిపిస్తే వెంటనే 112కు సమాచారం ఇవ్వాలన్నారు. శిక్షణలో పొందిన అవగాహనను ఇతర ఉపాధ్యాయులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో విద్యాశాఖ, పోలీస్, న్యాయశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకునికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు

**ఇల్లంతకుంట సెప్టెంబేర్ 19(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండల రాజేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు,ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు ,సోమరంపేట గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భారతమ్మ-లక్ష్మారెడ్డి వెంకట్రావుపల్లి సర్పంచ్ చల్లా నవీన్ రెడ్డి ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎలుక రామస్వామి ,ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సోమారంపేట గ్రామ ఉప సర్పంచ్ గైనీ శ్రీనివాస్ గౌడ్ సోమారంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దూస రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఆదిరెడ్డి ,గోవిందు రంజిత్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాత్రి ఇసుక ఆట.. తెల్లారేసరికి పోలీసుల వేట ఐదు ట్రాక్టర్ల పట్టివేత.. కేసులు నమోదు

**వీణవంక, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి మానేరు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. శనివారం తెల్లవారుజామున నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. మానేరు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.



# భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ యాదవ్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

## - ఘనంగా అన్న ప్రసాద వితరణ

**కొనరావుపేట,సెప్టెంబర్.19 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం నిజామాబాద్ లో శ్రీ కృష్ణ యాదవ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. యూత్ సభ్యులు భక్తి భావంతో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు, గ్రామ ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా యువతలో భక్తి భావంతో పాటు సేవా దృక్పథాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని యూత్ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ్స్ యూత్ అధ్యక్షులు, సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తిమ్మాపూర్ ఫ్రెండ్స్ యూత్ కుంకుమ పూజలు అన్న వితరణ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారిచే గణపతి నవరాత్రి ఉత్సవ సందర్భంగా శనివారం రోజు మహిళలకు కుంకుమ పూజలు సామూహిక వ్రతాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని కాంభోజ రమేష్ చారి దేవలక్ష్మి దంపతులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ సర్పంచి అందె సుభాష్ పాల్గొన్నారు.



# బొజ్జ గణపయ్య మండపాలల్లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

## - బజరంగ్ బలి యూత్ ఆధ్వర్యంలో మండపం వద్ద ప్రత్యేక పూజాలు, భజన కీర్తనలు..

**ముత్తారం,సెప్టెంబర్,19(ప్రజాజ్యోతి)**

మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా గణపతుల మండపాలల్లో ప్రజలు ఆధ్యాత్మిక కోలాహలాలతో భక్తి శ్రద్ధలతో నాయకుని పూజలు భజన కీర్తనలు కోలాట ఆటపాటలతో నిర్వహిస్తున్నారు. ఓడేడు గ్రామంలో పలు వినాయక మండపాల నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుని మండపల వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పురోహితుడు నవీన్ శర్మ అయ్యగారు శనివారం రోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6.వ రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన కార్యక్రమాలు అనంతరం ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని తూర్పు వాడ బజరంగ్ బలి యూత్ గణపతి మండపం దగ్గర అన్నదాత దామ రోజా, శివ గణేష్ యూత్, మండపంవద్ద శ్రీపతి రాజ్ కుమార్ అంజలి, శ్రీ సాయి గణేష్ మండపం ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. మండపా నిర్వాహకులు బజరంగబలి యూత్ సభ్యులు దామరాజు, నూనె సందీప్, బండ గణేష్, సంతోష్, రాజు, అంజి, రాకేష్, రాజు, శివ గణేష్ యూత్ సభ్యులు ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, మధుకర్ నరెడ్ల క్రాంతి, గంగారం, రాజేష్, మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్నదాన కార్యక్రమం పవిత్రమైన మహా కార్యక్రమమని, బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని గణపతి దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా



పండి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ దైవ సేవ కార్యక్రమంలో బోనగిరి నరేష్, నూనె స్వామి కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# సర్ ' ప్రక్రియ సంపూర్ణంగా విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అఖిలపక్ష నేతల సమావేశంలో ఆర్డీఓ విజ్ఞప్తి

**వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.**

శనివారం రోజున వేములవాడ పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాల యంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి"సర్ "పక్రియ ని ర్ణత గడువులోపలపూర్తిఅయ్యే విదంగా చూడాలిఅనికోరారు...అర్హులైన ప్రతి ఓటరు ఓటును నమోదుచేసుకోవాలని,నోటీసులో పేర్కొన్న విధముగా గుర్తింపు పత్రాలను సమర్పించాలని ఆర్డీఓ విజ్ఞప్తి...ఓటరు విచారణ షెడ్యూలు పరిశీలించాలని,కేటాయించిన తేదీలో, సమ యంలో పోలింగ్ కేంద్రం వద్ద విచారణకు హాజరు కావాలని ఆర్డీఓ విజ్ఞప్తి....ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ప్రక్రియ సంపూర్ణంగా విజయవంతం అగుటకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని,ఎన్నికల సంఘం ప్రకటించిన ' సర్ ' ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ ను ఓటర్లు పరిశీలించాలని,షెడ్యూల్ ప్రకారం ఓటును నమోదు చేసుకోవాలని ఈ రోజు ఆర్డీఓ కార్యాలయంలో సాయంత్రం 4.00 గంటలకు జరిగిన అఖిలపక్ష నేతల సమావేశంలో ఆర్డీఓ కె. ఎస్.బి.కుమారి కోరారు.వేములవాడ నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కేంద్రం వారిగా ప్రభుత్వ పరంగా బీఎల్వోలు,వివిధ రాజకీయ పార్టీల పక్షాన బీఎల్ఏలు పని చేస్తున్నారని,ఓటరుకు ఏదేని సందేహం,సమాచారం



అవసరం ఉన్నచో సంబంధిత పోలింగ్ కేంద్రం బీఎల్వో మరియు బీఎల్ఏలను సంప్రదించవలెనని ఆర్డీఓ కోరారు.ఓటరుకు ఏదేని అభ్యంతరాలు, పిర్యాదులు, చేర్పులు, మార్పులు, సవరణలు, తొలగింపులు,కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6,7,8 లలో అవసరం ఉన్న ఫారంను ఉపయోగించుకోవాలని,అక్టోబర్ 7 ఆఖరు తేదీ అని,ఫైనల్ పబ్లికేషన్ నవంబర్ 9 అని ఆర్డీఓ తెలిపారు. శనివారం రోజు జరిగిన సమావేశంలో అఖిలపక్ష నేతలు వి.నిత్యానందరావు కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్,చింతలకోటి రామస్వామి గౌడ్ టీడీపీ,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోతారం ప్రైమరీ హై స్కూల్ ఉపాధ్యాయునికి గ్రామస్తుల సన్మానం

**ముత్తారం సెప్టెంబర్,19 (ప్రజాజ్యోతి)**



మండలంలోని పోతారంలో ప్రైమరీ హై స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయుడు సత్తయ్య ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న సందర్భంగా పోతారం గ్రామస్తులు గ్రామంలోనీ ప్రైమరీ హై స్కూల్లో హెచ్ఎం సార్ కు శాలువాతో ఘన సన్మానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు నెత్తెట్ల శ్రావణ్ చేల్కల నరేందర్ తుదూరి రాజయ్య గోనెల సంతు, ఊట్ల శ్రీను ముస్కే అశోక్ నాంసాని సునీల్ కుమార్, ఉప్పు ప్రేమ్ కుమార్ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సన్మానించారు.

# స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్ ఎన్నికయ్యారు.శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ప్రశాంత్ ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భూక్యా గజన్ తెలిపారు.అంతకుముందు అధ్యక్షునిగా పని చేసిన ప్రస్తుత గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ, ఎస్ డి సి అధ్యక్షునిగా విద్యార్థులకు నిస్వార్థంగా చేసిన సేవే తనకు సర్పంచ్ పదవి కట్టబెట్టిందని అన్నారు. పూర్వ విద్యార్థులే పాఠశాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా పని చేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు అందరూ ఏకగ్రీవంగా స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా మల్యాల సరిత, పోతుగంటి కవిత, కోశాధికారిగా గుంటుకు నరేందర్ ఎన్నికయ్యారు.వీరిచే ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం పాఠశాల సిబ్బంది వీరిని ఘనంగా సన్మానించారు.అనంతరం గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థిగా పాఠశాల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ సహకారంతో నిస్వార్థంగా పని చేస్తామని అన్నారు. వీరిని సర్పంచ్ రాకేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



# పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల ఫీల్డ్ విజిట్

## - చట్టాలు, భద్రతపై అవగాహన పెంచుకున్న పోతిరెడ్డిపల్లి విద్యార్థులు





**వీణవంక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

పోలీసుల విధులు, ప్రజలకు అందించే సేవలు, చట్టాలపై అవగాహన పెంపొందించుకునేందుకు పోతిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు శనివారం వీణవంక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పాఠశాల ఫీల్డ్ విజిట్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆసక్తికరంగా, విజ్ఞానదాయకంగా సాగింది. ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే వివిధ విధులు, పోలీసుల బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలను వివరించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు చట్టాలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, వ్యక్తిగత భద్రత తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎస్ఐ తెలిపారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పోలీస్ సిబ్బందితో ముచ్చటిస్తూ పోలీస్ శాఖ పనితీరు, కేసుల నమోదు, ప్రజలకు అందించే సేవలు తదితర అంశాలపై పలు విషయాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌ను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా పోలీసుల విధానాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన



ఏర్పడిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన బాధ్యతాయుతమైన పౌరసత్వ భావన పెంపొందించేందుకు ఇలాంటి ఫీల్డ్ విజిట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## గ్రామస్థాయి భద్రతపై పోలీసుల నిఘా

**రామగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం రామగిరి మండలం నవాబుపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 70 ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేయగా.. సరైన పత్రాలు లేకపోవడం, నంబర్ ప్లేట్లు లేకపోవడం వంటి ఉల్లంఘనలకు సంబంధించి 13 వాహనాలపై చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంథని సీఐ బి.స్వామి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల భద్రతకు నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని, నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సైబర్ నేరాలు, పోక్సో చట్టం, డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని సీఐ స్పష్టం చేశారు. కార్యక్రమంలో రామగిరి, ముత్తారం, మంథని ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, రవికుమార్, సందీప్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ, రుద్రవరం సింగిల్ విండో నూతన పాలక వర్గాలు నియామకంనూతన పాలకవర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు

**వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.**





వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రవరం, వేములవాడ సహకార సంస్థకు నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రుద్రవరం సహకార సంస్థకు చైర్‌పర్సన్‌గా పిల్లి కనకయ్యను నియమించగా సభ్యులుగా బెజుగం దేవరాజు, వంకాయల జ్యోతి, మారవేణి రాజ్‌కుమార్, లింగంపల్లి సింగరయ్య, గలిపల్లి రవీందర్ గౌడ్, కూస శ్రీనివాస్, రెడ్డవేణి మల్లేశం, శిలివేణి మల్లేశం, థాడెం శ్రీనివాస్, నంపల్లి కనకయ్య, మారవేణి లక్ష్మిలను,వేములవాడ ఫ్యాక్స్ చైర్మన్ గా వకుళాభరణం శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా చెరుకు తిరుపతి, చర్ల సుజాత, గుగ్లోత్ లత, బతిని ఎల్లయ్య, ఉరడి మల్లేశం, గుడి మల్లారెడ్డి, మేడిపల్లి రామ్‌రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, కురగాయల అగయ్య, అన్నారం దశరథం, నల్ల తిరుపతి రెడ్డి, కొమ్మిరెడ్డి లిల్లిమెరి నియమించారు. నూతనంగా నియమితులైన చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి) :**
ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్‌లోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌తో వేడుకలు జరగనున్నాయి.
పర్యాటక రంగం ద్వారా లభించే ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సాంస్కృతిక విశిష్టతలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ నెల 9న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో జరిగిన వర్చువల్ సమావేశంలో రాయికల్ త్రికూటాలయంలో వేడుకలు జరపాలని నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాంతాల విశిష్టతను తెలియజెప్పేలా ఈ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# స్క్రీన్ ముందు గంటలు.. కుటుంబానికి నిమిషాలా?

**- టెక్నాలజీ మన చేతిలో ఉండాలి.. మన జీవితం దాని చేతిలో కాదు**

**- ప్రకృతి, ఆరోగ్యం, కుటుంబ అనుబంధాలే నిజమైన సంపద..**

**- సామాజికవేత్త ఎల్క శశిధర్ రెడ్డి**

**వీణవంక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**
మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న సాంకేతిక ఆధారిత జీవనం కారణంగా మనిషి ప్రకృతికి, కుటుంబానికి, తన ఆరోగ్యానికి క్రమంగా దూరమవుతున్నాడని వీణవంక మండలం వాల్బపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త ఎల్క శశిధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సౌకర్యాలను వినియోగించుకుంటూనే మన మూలాలను, సహజ జీవన విధానాన్ని మరచిపోకూడదని ఆయన పిలుపునిచ్చారు. సాంకేతికత మనిషి జీవితాన్ని సులభతరం చేయడానికి ఉపయోగపడాలని, అదే సాంకేతికత మనిషి జీవన విధానాన్ని నియంత్రించే స్థాయికి చేరకూడదని సూచించారు. చేతిలో ఎంత వేగవంతమైన ఇంటర్నెట్ ఉన్నా.. ఇంటి పెరట్లోని పచ్చని చెట్టు అందించే స్వచ్ఛమైన గాలి, ప్రశాంతతకు ఏ సాంకేతికతా సాటిరాదన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని కోరారు.ఆరోగ్యం విషయంలో ముందస్తు జాగ్రత్తలే అత్యంత కీలకమని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. వ్యాధులు వచ్చిన తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరగడం కంటే.. వ్యాధులకు దూరంగా ఉండే జీవనశైలిని అలవర్చుకోవడం ముఖ్యమన్నారు. సంప్రదాయ పోషకాహారం, నిత్య వ్యాయామం, ప్రశాంతమైన జీవన విధానం ఆరోగ్యానికి పునాదులని తెలిపారు. అలాగే, స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వెలుగులో కుటుంబ ఆత్మీయతలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం వేళ టీవీలు, మొబైల్ ఫోన్లకు పరిమితమవకుండా కుటుంబ సభ్యులతో, పిల్లలతో కొంత సమయం గడపాలని సూచించారు. కుటుంబంతో మనసు విప్పి మాట్లాడే సమ యమే ఇంట్లో నిజమైన ఆనం దాన్ని నింపుతుందని అన్నారు. గతాన్ని తలచుకుని నిట్టూర్చడం కాదని.. గతంలోని ఆరోగ్య కరమైన సంప్ర దాయాలను, సహజ అలవాట్లను ఆధునిక ఆలోచనలతో సమన్వయం చేసుకోవడమే నేటి సమాజానికి అవసరమైన చైతన్యమని ఎల్క శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.



# కొనరావుపేట, కొలనూరు వ్యవసాయ సహకార సంఘం నూతన పాలక వర్గాలు నియామకం

**- నూతన పాలకవర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు**

**కోనరావుపేట, సెప్టెంబర్.19(ప్రజాజ్యోతి)**
కొనరావుపేట, కొలనూరు సహకార సంస్థకు నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కొనరావుపేట ఫ్యాక్స్ చైర్‌పర్సన్‌గా చెపూరి గంగాధర్ గుప్తా కమిటీలో సభ్యులుగా మనువాడ భూమయ్య, కులేరు సతవ్వ,నూనావత్ శంకర్,ముధం సత్తయ్య, శంకరయ్య,మోతె రాంరెడ్డి,నలుక సత్యం, రావులపల్లి మహిపాల్ రెడ్డి, గుమ్మడి అమృతరావు, తాళ్లపల్లి రాజయ్య, భూక్య ప్రకాశ్, నెవూరి పుష్పలత. కొలనూరు ఫ్యాక్స్ ఛైర్మెన్ గా బొమ్మెన బాస్కర్‌రావు కమిటీలో సభ్యులుగా నీరటి సంజీవ్,మెరుగు బాలమ్మ,మొగిలి దేవయ్య, వీరబోయిన తిరుపతి యాదవ్, ఐదారి శ్రీనివాస్,గరుగుల మహిపాల్ రెడ్డి,జగిడి బాపురెడ్డి,సల్ల కార్తీక్,నుగురి గణేష్, ఉప్పుల గంగయ్య, సుంకరి రాజిరెడ్డి, చిద్రవేణి సరిత లను. నియమించారు.నూతనంగా నియమితులైన చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కృతజ్ఞతలు తెలిపారు.





# న్యాయ,పోలీసు శాఖల సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారం

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి కేసుల విచారణ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అస్త్ర కన్వెన్షన్ హాలులో శనివారం న్యాయ, పోలీస్ శాఖల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్. శివకుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎస్. శివకుమార్ మాట్లాడుతూ,నూతన క్రిమినల్ చట్టాల నేపథ్యంలో న్యాయవ్యవస్థలో డిజిటలైజేషన్,ఎలక్ట్రానిక్ ఆధారాల నిర్వహణకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇంటర్-ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ద్వారా 'వన్ డేటావన్ ఎంట్రీ' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా పోలీస్ దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు, కోర్టు రికార్డులను డిజిటల్‌గా అనుసంధానించవచ్చన్నారు.ఈఎఫ్ఐఆర్, ఈఛార్జ్‌షీట్, ఈసమ్మన్స్ వంటి ఆన్‌లైన్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు.ఈఎఫ్ఐఆర్‌లను సంబంధిత



కోర్టులు సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఈఛార్జ్‌షీట్‌లను నిర్ణీత గడువులో పరిశీలించేలా పోలీస్, కోర్టు సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఛార్జ్‌షీట్‌ల దాఖలులో అనవసర జాప్యం లేకుండా అన్ని పని దినాల్లో స్వీకరణకు సంబంధిత కోర్టులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత కేసులకు కోర్టు పరిధి మారిన నేపథ్యంలో వాటి స్వీకరణకు




సంబంధించిన అంశాలను కూడా సమావేశంలో చర్చించారు.న్యాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# చందుర్తి,సనుగుల సింగిల్ విండో నూతన పాలక వర్గాలు నియామకం

### - నూతన పాలకవర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు

**వేములవాడ,సెప్టెంబర్,19: ప్ర జాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి సహకార సంస్థకు నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చందుర్తి చైర్‌పర్సన్‌గా గసికంటి ప్రభాకర్ సనుగుల చైర్ పర్సన్‌గా ఏగోళం శ్రీనివాస్ మండలంకు 12మందిసభ్యులు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.చందుర్తి పాలకవర్గ సభ్యులు గా మెడికల తిరుపతి,



పసుల కాంతవ్వ, మానుపాటిఎల్లయ్య దొంగరి భూమయ్య, వట్టెముల కిష్టయ్య, మల్యాల నర్సయ్య, బొద్దు శంకర్, రామిడిమల్లయ్య, నలుమాసు మహేందర్, చిలుక త్రిభువన్, కాసరపు శ్రీనివాస్, లాండేసుజాతలనునియమించారు.సనుగుల పాలకవర్గ సభ్యులు గా తార్రె మనోహర్, అజ్మీరా గణేష్, ఎందూరి సాయిరెడ్డి, దర్ణ మల్లేశం,తార్రె లక్ష్మి, బొంత సురేందర్రావు ,సనుగుల.గంగాధర్, మెంగాని భూమయ్య, గడ్డం అనిల్, ఉగిలే శ్రీనివాస్, నల్ల ఆనంద రెడ్డి, బనాల లక్ష్మిలను నియమించారు. నూతనంగా నియమితులైన చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



---

# కలెక్టరేట్‌లో గణనాథుడికి ఘన పూజలు

## సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించిన కలెక్టర్ చిత్రామిశ్రా





**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** విఘ్నాలు తొలగించి జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ కరీంనగర్ కలెక్టరేట్‌లో కొలువుదీరిన గణనాథుడికి జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణేశుడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించి వారితో ఆత్మీయంగా మెలిగారు. జిల్లా కలెక్టర్ స్వయంగా సిబ్బందికి భోజనం వడ్డించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్న కలెక్టర్.. గణేష్ ఉత్సవాల సందర్భంగా వారితో కలిసి అన్నదానంలో పాల్గొని ఆత్మీయతను చాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, డి. శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో స్వామి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్ ల పంపిణీ

### - విద్యార్థుల కోసం 45 వేలు ఖర్చు చేసిన ప్రధానోపాధ్యాయురాలు-అభినందనల వెల్లువ



**కోనరావుపేట,సెప్టెంబర్.19 (ప్రజా జ్యోతి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూరులో ప్రధానోపాధ్యాయురాలు డి.రాధారాణి,తన దాతృత్వాన్ని చాటుకున్నారు.తన స్వంత డబ్బులు రూ.45 వేలు వెచ్చించి 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులపై ఉన్న ప్రేమ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ఆమె ఈ సహాయం చేశారు.ప్రధానోపాధ్యాయురాలి ఈ మహోన్నత సేవను కోనరావుపేట మండల విద్యాధికారి డా. ఎం. మురళీ నాయక్ ,కొలనూర్ సర్పంచ్ జలగం అరవిందరావు,ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు ఇలా విద్యార్థులకు అండగా నిలవడం గర్వకారణమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వరి స్థానంలో ఆరుతడి పంటలే మేలు

# ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి

## - సనుగులలో 'ఆత్మ' ఆధ్వర్యంలో ఆర్పీఎల్ అవగాహన సదస్సు

## - ఆయిల్ పామ్ సాగుతోనే కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం

## - భూసార పరీక్షలతోనే లాభసాటి వ్యవసాయం: ఎస్టీ రైతులకు 100% సబ్సిడీపై చిరుధాన్యాలు

**వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.**

వ్యవసాయంలో నూతన విధానాలు పాటించినప్పుడే రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుందని, సాంప్రదాయ వరి సాగుకు స్వస్తి చెప్పి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి సూచించారు. శనివారం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో వ్యవసాయ శాఖ - 'ఆత్మ' (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) పథకం ఆధ్వర్యంలో 'ఆర్పీఎల్' (రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్) శిక్షణా మరియు రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి మాట్లాడుతూ.. రైతులు ప్రతీ ఏటా ఒకే రకమైన పంటలు వేయడం వల్ల నేలలో భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని, అందుకే క్రమం తప్పకుండా పంట మార్పిడి పద్ధతులను పాటించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్-నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని హెచ్చరించారు. ఈ తరుణంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున, రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండాలంటే వరి స్థానంలో తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలనే సాగు చేయాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం తీవ్రంగా ఉన్న కోతుల బెడదకు



ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్ పామ్ సాగును ఎంచుకోవాలని అవగాహన పరిచారు. ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల కోతుల వల్ల పంట నష్టం జరగకపోవడమే కాకుండా, దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు. వ్యవసాయం ప్రారంభించే ముందు ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని, భూమి తత్వానికి, పోషకాలకు తగినట్లుగా ఎరువులు వాడి పంటలు వేస్తేనే పెట్టుబడి ఖర్చు తగ్గి గరిష్ట లాభాలు వస్తాయని వివరించారు. ప్రభుత్వం కూడా త్వరలోనే మండల వ్యాప్తంగా ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి, ఏ నేలలో ఏ పంటలు సాగు చేయాలో అధికారుల ద్వారా రైతులకు నేరుగా



మార్గదర్శనం చేస్తుందన్నారు. అంతేకాకుండా, గిరిజన వికాసంలో భాగంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రైతులకు ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చిరుధాన్యాల (మిల్లెట్స్) విత్తనాలను సరఫరా చేస్తోందని, అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, స్థానిక వ్యవసాయ అధికారులు, 'ఆత్మ' కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు సనుగుల, పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వల్బపూర్ శివాలయంలో ఘనంగా అన్నదానం

## - గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తుల

**వీణవంక, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)**

వీణవంక మండలంలోని వల్బపూర్ గ్రామ శివాలయంలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణల మధ్య గణనాథుడిని భక్తులు దర్శించుకున్నారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేకంగా ప్రార్థించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా, గ్రామస్థులు స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తిభావంతో పాటు గ్రామ ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా గణపతి ఉత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం కావడంపై నిర్వాహకులను పలువురు



అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్, ఉప సర్పంచ్ నామాని విజేందర్, వార్డు సభ్యులు న్యాలీ రారాజు, బావు రాకేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్



శ్రీపతి రెడ్డితో పాటు గ్రామ ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుని ఆశీస్సులతో వల్బపూర్ గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయిలో రాజన్న సిరిసిల్ల కబడ్డీ జట్లు విజయం సాధించాలి

## ముస్కు, మల్లారెడ్డి అధ్యక్షులు జిల్లా కబడ్డీసంఘము

**వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.**

శనివారం రోజు సాయంత్రం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో కబడ్డీ బాల, బాలికల జట్లను ఉద్దేశించి రాజన్న సిరిసి ల్లకబడ్డీజిల్లాఅధ్యక్షులుముస్కుమల్లారెడ్డి మాట్లాడుతు ఈ నె ల 26 నుండి 29 వరకు వేము లవాడలో జరుగు జూనియర్ బాలికలు/బాలురు జూనియర్ కబడ్డీ, పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రావీణ్యంతో ఆడి రాష్ట్ర స్థాయిలోమొదటి బహుమతి పొందాలని అన్నారు...ఈ కార్యక్రమం కు ముఖ్య అతి ధిలుగా వేములవాడ పట్టణ స ర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, కబ డ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్ రావు పాల్గొన్నారు. సి.ఐ వీరప్ర సాద్ మాట్లాడుచూ క్రీడలు మా నవుల శారీరకంగా ఆరోగ్యం కు ఎంతో మేలు చేస్తాయి అన్నారు యువత క్రీడాల వైపు మొగ్గు చూపాలని, మత్తు, ఇతర దుర వ్యాసనలకు దూరంగాఉండాలి అని అన్నారు.సంపత్ రావు మాట్లాడుచూ యువత చదువు, క్రీడలు లో రాణినించలని అన్నారు.ఈ కార్యక్రమం లో



వేముల వాడ ఏం ఎల్ ఏ పి ఏ గోలి శ్రీనివాస్ జూనియర్ కాలేజీ లెక్చరర్ వేశాల అంజయ్య, మల్లేశం, పి డి,హమీద్, కార్య దర్శి.సింగరపు.తిరుపతి ,జాయింట్ కార్యదర్శులు సోమినే ని.బాలు, చొప్పరిమల్లేశం,కబడ్డీమండలాలఅధ్యక్షులుబొడ్డునారాయణ,పిట్టల.వెం కటేష్,మైలరంరామ్,పి.ఇ.టీ,కబాడీకోచ్,తదితరులు పాల్గొన్నారు.

# మగువ మేక్ఓవర్ ఆధ్వర్యంలో 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్'

- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- మహిళా సాధికారతకు బ్యూటీషన్ రంగం ఎంతో దోహదపడుతుంది: పుల్కం రాజు
- వేములవాడలోనే మెరుగైన మేకప్ శిక్షణ అందించడం అభినందనీయం: మున్సిపల్ చైర్మన్





**వేములవాడ,సెప్టెంబర్,19:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పరిధిలో 'మగువ మేక్ఓవర్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్' కార్యక్రమం శనివారం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. "ప్రస్తుత ఆధునిక కాలంలో బ్యూటీ అండ్ మేక్ఓవర్ రంగానికి విశేషమైన ఆదరణ లభిస్తోందని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఈ రంగం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అయితే మేకప్ రంగంపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక లేదా దూరభారం వల్ల పెద్ద పెద్ద నగరాలకు వెళ్లి శిక్షణ పొందలేని మహిళలు ఎంతోమంది ఉన్నారని, హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే వేములవాడలోని మహిళలకు అత్యంత నైపుణ్యంతో కూడిన మెరుగైన మేకప్ శిక్షణ అందించాలనే సంకల్పంతో మగువ మేక్ఓవర్ ఆర్గనైజర్ అపర్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం" అని కొనియాడారు.ఇలాంటి ఆధునిక శిక్షణా తరగతులను మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకుని సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని, ఆర్థికంగా పురోగతి సాధించి తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి సెమినార్లు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ బ్యూటీషియన్లు, యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ

**చిగురు మామిడి/సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి,**



చిగురుమామిడి మండలం లోని గునుకుల పల్లె గ్రామ పరిధిలోని అరకాలపల్లె లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఇలాగే భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు, ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో సుఖ సంతోషాలతో, అందరూ ఐక్యమత్యంతో ఉండాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళల్లో భక్తి భావంతో పాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత చిట్యాల స్వాతి తిరుమలరెడ్డి, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడుగు ఆగిపోయింది.. ఆలయ ఫౌండేషన్ అండగా నిలిచింది

**వీణవంక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్‌కు చెందిన వేణువంక శంకరయ్య, ఆదిలాబాద్ జిల్లా సుభాష్‌నగర్‌కు చెందిన చంద్రయ్య ప్రమాదవశాత్తు కాలు కోల్పోయారు. కృత్రిమ కాలు అవసరమని తెలుసుకున్న వారు వీణవంక మండలం వల్బపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించారు.వారి పరిస్థితిని ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో హైదరాబాద్‌లోని భగవాన్ మహావీర్ ట్రస్ట్ సహకారంతో ఇద్దరు బాధితులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు అమర్చారు.తమకు ఆర్థిక భారమేమీ లేకుండా కృత్రిమ కాళ్లు అందించి నడిచే అవకాశం కల్పించిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు, భగవాన్ మహావీర్ ట్రస్ట్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన వారికి అండగా నిలుస్తున్న ఆలయ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు.






# మహిళా సర్పంచ్‌కు వేధింపులు..!

## వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**చిగురు మామిడి/సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి,**




చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి మహిళా సర్పంచ్‌ను వాట్సాప్ ద్వారా అసభ్యకర సందేశాలు, ఆడియోలు పంపుతూ వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన కత్తుల రమేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడటంతోపాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వాట్సాప్ సందేశాలు, ఆడియో క్లిప్పింగులను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన ఆరోపణలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## - శాంతియుత వాతావరణంలో శోభాయాత్రలు నిర్వహించాలి

## - భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి

## - ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్







**కోరుట్ల, సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న వినాయక నిమజ్జన వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. భక్తులు, వినాయక మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరిస్తూ శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించాలని కోరారు.

**- నిమజ్జన ప్రాంతంలో ఏర్పాట్ల పరిశీలన**

కోరుట్ల పట్టణంలోని వాగు వద్ద వినాయక నిమజ్జనానికి మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి శనివారం పరిశీలించారు.

**- భక్తిశ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించాలి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకుడు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శోభాయాత్ర, నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.

**- శాఖల సమన్వయంతో పక్కా ప్రణాళిక**

నిమజ్జన వేడుకల కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో అవసరమైన వేదికలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలు, అగ్నిమాపక శాఖ, మత్స్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**- క్రేన్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలి**

నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, భారీ క్రేన్లు, చిన్న క్రేన్లు, గజ ఈతగాళ్లను అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అదనపు వనరులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**- పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి**

వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణవాసులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి డిఎస్పి రాములు, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్యామ్ రాజ్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణ్ ,కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణాలతో ఆదాయం పెంచుకోవాలి

**కొడిమ్యాల,సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):**





స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సెర్ప్ సంస్థాగత నిర్మాణం ప్రాజెక్ట్ మేనేజర్ భారతి సూచించారు. శనివారం మండల కేంద్రంలో వసుంధర గ్రామ సంఘం అధ్యక్షురాలు నిరీక్షణ అధ్యక్షతన సంఘాల సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీలు సులోచన, మానస స్వయం సహాయక సంఘాల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సభ్యుల సమస్యలను చర్చించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణకు ఆకుకూరలు, కోడిగుడ్లు వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఏపీఎం ఐబీ గంగాధర్, ఏపీఎం మల్లేశం, సీసీలు వీరకుమార్, మంగ, వీఓఏలు స్వప్న, అన్నపూర్ణ, నర్మద, రాణి, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి.

## - ఈనెల 23,24,25 తేదీలలో గణేష్ నిమజ్జనాలు పూర్తి చేయాలి.

**: రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్**

**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

రాయికల్ పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలు,అదే భక్తి భావంతో,ఉత్సాహంతో ఈనెల 23,24,25 తేదీలలో ముగించాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దీనికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయికల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఈనెల 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతున్నదని,దీనికి రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు, ప్రజలకు, యువజన సంఘాల సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని,అలాగే భారీ గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇట్టి వసతులు పోలీస్ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 23,24,25 తేదీలలో మాత్రమే సమకూర్చడం జరుగుతుందని,అటు తర్వాత వసతులు కల్పించబడవని దీనిని భక్తులు,యువజన సంఘాల సభ్యులు,పట్టణ ప్రజలు గమనించాలని కోరారు. పట్టణంలో శాంతిభద్రతలకు విగాథం కలగకుండా,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ మండప నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆయన కోరారు. పట్టణ ప్రజలు అందరూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని, దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత

## - శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

## - కోరుట్ల పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**కోరుట్ల, సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో శనివారం ఆయన కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**- కేసుల దర్యాప్తుపై ప్రత్యేక సమీక్ష**

ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను ఎస్పీ పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన ఎస్పీ, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

**- గణేష్ మండపాల వద్ద నిరంతర నిఘా**

ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.

**- శోభాయాత్ర మార్గాలను ముందుగానే పరిశీలించాలి**

గణేష్ విగ్రహాల నిమజ్జన శోభాయాత్రలు జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించాలని ఎస్పీ సూచించారు. శోభాయాత్రల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు, నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

**- విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత**

నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

**- రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి**

రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని ఎస్పీ ఆదేశించారు. చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని




సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**- మాదకద్రవ్యాలపై యువతకు అవగాహన కల్పించాలి**

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, నేరాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**- ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన**

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై పోలీసులు తక్షణమే స్పందించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

---

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన పెనుగొండ గాయత్రి, సాంబార్ మణికంఠలను రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యలో రాణించడం అభినందనీయమని అన్నారు. ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడం విద్యార్థుల పట్టుదల, కృషికి నిదర్శనమని, భవిష్యత్తులో మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్, మురళి గౌడ్, బత్తిని భూమయ్య, మ్యకల రమేష్, మచ్చ శేఖర్, ఆడెపు రాంప్రసాద్, సామల సత్యనారాయణ, వాసం స్వామి, కౌన్సిలర్ పల్లికొండ సాంబారూ శ్రీనివాస్ గంగాధర్, సంకోజి అశోక్, పులి రమేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## అట్టహాసంగా ముగిసిన బీర్‌పూర్ మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు

**బీర్ పూర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

బీర్‌పూర్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఘనంగా ముగిసినట్లు చైర్‌పర్సన్ నాగభూషణం, కన్వీనర్ మంజుల ధరణి తెలిపారు. సర్పంచ్ హరీష్, ఎంపీడీవో భీమేష్, ఎస్ఐ, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్న ఈ పోటీల అండర్-14 విభాగంలో శ్రీరామ పాఠశాల (బాయ్స్ కబడ్డీ), జెడ్పీహెచ్ఎస్ బీర్‌పూర్ (బాయ్స్ కో-కో), అక్షర స్కూల్ (బాయ్స్ వాలీబాల్), జెడ్పీహెచ్ఎస్ కోల్వాయ్ (గర్ల్స్ కబడ్డీ), శ్రీరామ కొలువై (గర్ల్స్ కో-కో, వాలీబాల్) ప్రథమ బహుమతులు సాధించాయి. అలాగే అండర్-17 విభాగంలో జెడ్పీహెచ్ఎస్ బీర్‌పూర్ (బాయ్స్ కబడ్డీ, కో-కో), శ్రీరామ కొలువై (బాయ్స్ వాలీబాల్, గర్ల్స్ కబడ్డీ, గర్ల్స్ కో-కో), అక్షర స్కూల్ (గర్ల్స్ వాలీబాల్) విజేతలుగా నిలిచాయి. ఆయా విభాగాల్లో జెడ్పీహెచ్ఎస్ బీర్‌పూర్, తుంగూర్, కోల్వాయ్, అక్షర, శ్రీరామ పాఠశాలలు ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. విజేత క్రీడాకారులను, పీడీలను అతిథులు అభినందించి బహుమతులు అందజేశారు.



## జగన్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

**ఎండపల్లి, సెప్టెంబరు 19: ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ శనివారం పరామర్శించారు. జగన్ నివాసానికి చేరుకున్న వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగన్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం తక్షణ సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప, తిరుపతి, కల్వాల గంగాధర్‌రావు, మహ్మద్ రియాజ్, పడిదం నారాయణ, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబూరాజు, భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బవాడలో ఘనంగా 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు

## - అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## - మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :**

పట్టణంలోని దుబ్బవాడలో స్నేహ సేన యువసేన ఆధ్వర్యంలో 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతి మండపం వద్ద భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి, యువ న్యాయవాది ఒజ్జల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుప్పాల రాజన్న, కటికే రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువసేన సభ్యులు చరణ్, గంగాధర్, స్వరాజ్,



రాజు, చైతన్య, రామకృష్ణ, పురుషోత్తం, అరుణ్, సాయిరామ్, చరణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# నిమజ్జన ప్రదేశాలను పరిశీలించాలి : ఎస్సై నరేష్ కుమార్

**కొడిమ్యాల,సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):**

గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై నరేష్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలోని నిమజ్జన ప్రదేశాలను ముందుగానే పరిశీలించి, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.



# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**మల్లాపూర్: సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**

తాగుడు వ్యసనానికి బానిసై, మద్యానికి డబ్బులు లేక మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన మండలంలోని కొత్తదామరాజుపల్లి గ్రామంలో శనివారం వెలుగుచూసింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తదామరాజుపల్లి గ్రామానికి చెందిన గడ్డల పెద్ద లింబాద్రి (62) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన ఆయన, తాగుడుకు డబ్బుల కోసం రోజూ ఇంట్లో భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం భార్య నర్సుతో కలిసి తోటకు వెళ్లిన లింబాద్రి, అక్కడ మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని భార్యను అడిగాడు. ఆమె తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో గొడవపడి, ఎవరికీ చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామంలోని కిందవాడలో ఉన్న తమ మరో ఇంటి రేకుల షెడ్డు దూలానికి లింబాద్రి లుంగీతో ఉరివేసుకుని వేలాడుతుండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని తాడు విప్పి కిందికి దించి చూడగా అప్పటికే అతడు మృతి చెంది ఉన్నాడు. మద్యం తాగేందుకు డబ్బులు లేక మనస్తాపం చెంది తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని కుమార్తె బండి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న మల్లాపూర్ ఎస్ఐ ఏ. అనిల్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని



దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్రీడలతో శారీరక, మానసిక వికాసం

**కొడిమ్యాల, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్-14, అండర్-17 బాలబాలికల కోకో, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఎంఈవో అయిత శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల వికాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వర్షం కారణంగా కోకో, కబడ్డీ పోటీలు వాయిదా పడ్డాయని, సోమవారం కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నర్సయ్య, సీనియర్ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్,అనిల్,జిల్లా మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శి లక్ష్మీ రామ్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య, శివకృష్ణ, అనుపమ్ రెడ్డి,గంగాజల, అఖిల, హేమ, ప్రదీప్,పీఆర్టీయూ మండల కార్యదర్శి రాజు, భాస్కర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

నిరుద్యోగ యువత ఉచిత వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి సాయి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీఎంఆర్ ప్రిన్సిపల్ మహేష్, జీయర్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏఎం. రాజురెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు

## ధర్మపురి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ వి. శ్రీనాథ్ హెచ్చరిక





**బీర్ పూర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

ధర్మపురి అటవీ రేంజ్ పరిధిలోని బీర్ పూర్ మండలం నర్సింహులపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో కొత్తగా ఎలాంటి ఆక్రమణలు జరగకుండా అటవీ శాఖ అధికారులు రక్షణ చర్యలు ముమ్మరం చేశారు. అసునూరిగూడెం, బీర్ పూర్ గ్రామానికి చెందిన ఏదుల రామన్న తండ్రి చిన్న నర్సయ్య నర్సింహులపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూమిలోకి అనుమతి లేకుండా ప్రవేశించి, అక్రమంగా పంట సాగు చేస్తున్నట్లు అటవీ శాఖకు సమాచారం అందింది.దీనిపై ఎఫ్.ఆర్.వో వి. శ్రీనాథ్ ఆధ్వర్యంలో రేంజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో మెరుపు తనిఖీలు చేపట్టారు. అక్కడ అనధికారికంగా సాగు చేసిన పంటను గుర్తించిన అధికారులు, భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సరిహద్దుల్లో పెద్ద కందకాలను (ట్రెంచ్‌లు) తవ్వారు. నిందితుడిపై బైండ్ ఓవర్ కేసు నమోదు చేయడంతో పాటు, రిజర్వు ఫారెస్టులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన సోలార్ సీసీ కెమెరాలను సీజ్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలకు ఆదేశించారు.తెలంగాణ అటవీ చట్టం, 1967 ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి అక్రమంగా ప్రవేశించడం, చెట్లు నరకడం, సాగు చేయడం నేరమని, ఉల్లంఘిస్తే జైలు శిక్ష, భారీ జరిమానా తప్పవని ఎఫ్.ఆర్.ఓ వి. శ్రీనాథ్ స్పష్టం చేశారు. అటవీ భూములపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, అన్ని బీట్ మరియు రేంజ్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచి రాత్రి పగలు గస్తీ (పెట్రోలింగ్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వృక్ష సంపదను ధ్వంసం చేసినా లేదా అటవీ భూములను ఆక్రమించినా ఉపేక్షించేది లేదని ధర్మపురి రేంజ్ అటవీ శాఖ తీవ్రంగా హెచ్చరించింది.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన వేముల సుభాష్

**బుగ్గారం సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన చాంద్ పాషా గుండెపోటుతో, పులి లచ్చన్న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి వేముల సుభాష్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబాల పరిస్థితిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని వేముల సుభాష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి, శెకల్ల సర్పంచ్ పర్స రమేష్, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉపసర్పంచ్ గజ్జెల విజయ్, యశ్వంతరావుపేట మాజీ సర్పంచ్ తాండ్ర సత్యనారాయణరావు, మాజీ సర్పంచ్ బండారు నర్సయ్య, నాయకులు కుంట మహేష్, కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, సుధీర్, సత్తన్న, కరణ్, గజ్జెల సత్తయ్య, దగ్గు మహేష్, గజ్జెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణార్థులకు డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత

**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న యువతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిజిటల్,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై బీమా పథకాలతో పాటు స్వయం ఉపాధి రుణాలపై వివరించారు. కార్యక్రమంలో జీఎంఆర్ ప్రతినిధులు సాయి శ్రీనివాస్,మహేష్,జీయర్ స్వామి ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజు రెడ్డి, ఆర్గనైజర్ రఘుపతి, సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.




## గణపయ్య సన్నిధిలో మల్లాపూర్ ఎస్సై అనిల్

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలో ధర్మారం గ్రామంలో ది బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయకుని వద్ద యువకులు జాగ్రత్తగా ఉండాలని కరెంటు వల్ల జరిగే ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని, డిజె సౌండ్ సిస్టం వల్ల ఎవరికి ఇబ్బంది లేకుండా సమయానుగుణంగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎస్సై అనిల్ సర్పంచ్ రంజిత్ రెడ్డి  యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## డీపీఓ రవీందర్‌కు ఘన వీడ్కోలు నూతన డీపీఓ గా ప్రశాంతి

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీపీఓగా విధులు నిర్వహించి ములుగు జిల్లాకు బదిలీపై వెళ్తున్న రవీందర్‌కు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇదే క్రమంలో మంచిర్యాల జిల్లా నుండి జగిత్యాల నూతన డీపీఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతికి శాఖా సిబ్బంది సాదర స్వాగతం పలికారు.  జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రవీందర్‌ను శాలువాతో సత్కరించి, జిల్లాలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఓ డాక్టర్ నరేంద్ర, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, డిపిహెచ్ఎం జ్యోతి, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు రాజేశం, శ్రీధర్, ధనుంజయ్, హెల్త్ ఎడ్యుకేటర్లు వెంకటరమణ, రవీందర్, సూపర్‌వైజర్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# రామాజీపేటలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం





**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–×××లో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం ప్రాధాన్యత తదితర అంశాలపై వివరించారు. చిన్నారులకు వివిధ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పరిచయం చేస్తూ, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ ఒకటవ వార్డ్ నెంబర్ ఇద్దం సంధ్య అంగన్‌వాడీ టీచర్లు జుంబర్తి జమున బొడ్డుపెల్లి రమాదేవి మండల నిషిత ఆశా కార్యకర్తలు సూర మమత నాగిరెడ్డి లత వివో లు కవిత రజియా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ పిఎం శ్రీ స్కూల్ సరికొత్త ముందడుగు..

## ఒకే వేదికపై విద్యా ప్రగతి, ప్రకృతి ఆరాధన!




**బీర్ పూర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల కేంద్రంలోని పిఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం మరియు "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. రాష్ట్ర స్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దాదాపు 60 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలపై చర్చ

సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెమెడియల్ టీచింగ్ ప్రత్యేక బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలను సులువుగా సాధించేలా కృషి చేస్తున్నామని వివరించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని 100% పెంచేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం నుండి విద్యార్థులందరికీ యూనిఫామ్స్, షూస్, సాక్స్, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, మరియు నోట్ బుక్స్ ఉచితంగా అందుతున్నాయని.. ఈ వసతులతో పాటు పాఠశాలలో గుణాత్మకమైన, నాణ్యమైన విద్య అందుతోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే, పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా పెంచుతున్న కిచెన్ గార్డెన్ కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగిస్తున్నామని, పాఠశాల సమగ్ర




అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు పిలుపు 'ఏక్ పేడ్ మా కే నామ్'

అనంతరం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల ఆవరణలో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఫ్లవర్ గార్డెన్‌లో 60 రకాల మొక్కలను నాటారు. వీటిలో మేరీ రోజ్, మందార, అలోవెరా, గన్నేరు, గులాబీ, వేప, బంతి, మరియు మల్లె మొక్కలు ఉన్నాయి. ఈ వినూత్న కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయ బృందం సభ్యులు బాణావత్ స్వరూప, షేక్ రజియా, కందుకూరు లలిత, గంగిపల్లి మౌనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థినులకు సైకిల్ పంపిణీ

**బుగ్గారం సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)**

బుగ్గారం మండలం, సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వి. రత్నాకర్ శనివారం ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. పాఠశాలకు దూరం నుండి వస్తున్నారని గ్రహించి తన సొంత డబ్బులతో ఇద్దరు విద్యార్థినిలకు రూ. 10 వేల విలువ గల సైకిళ్లను గ్రామ సర్పంచ్ ధర్మరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ విజయ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాలకమండలి సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కాగా తన సొంత డబ్బులు సైకిల్లు అందజేసిన రత్నాకర్ సార్ ని సర్పంచ్ , ఉపసర్పంచ్, పాలక మండలి సభ్యులు అభినందించారు.



# భూపతిపూర్‌లో ఘనంగా కుంకుమ పూజ

**రాయికల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

యువమిత్ర యూత్ భూపతిపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకట రమణ, వెంకట కృష్ణ మంత్రోచ్చారణల మధ్య కుంకుమ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో 41 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం సందర్భంగా మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువమిత్ర యూత్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





# బీర్ పూర్ కేజీబీవీలో జిల్లా విద్యాధికారి రాము ఆకస్మిక తనిఖీ





**బీర్ పూర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము శనివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన విద్యార్థుల చదువు యొక్క పురోగతిని, వారి విద్యా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు చదువులో మరింత రాణించేందుకు వీలుగా పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులు, భోజన సదుపాయాలు మరియు ఇతర సౌకర్యాల గురించి కేజీబీవీ ప్రత్యేక అధికారి రజితను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ:

ఇదే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. బీర్ పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్, బీర్ పూర్ గ్రామ సర్పంచ్ హరీష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ఈ బ్యాగులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, తుంగూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. భాస్కర్ రెడ్డి, పాఠశాల సీఆర్పీలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రలు జరగాలి

## - చింతకుంట చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన

## - కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలో ఈ నెల 23, 24వ తేదీలలో వినాయక నిమజ్జన వేడుకలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు శోభాయాత్రను వైభవంగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పక్కా ప్రణాళికతో ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో అవసరమైన విద్యుత్ దీపాలు, ప్రత్యేక స్టేజ్, పారిశుధ్య పనులు, తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనం కోసం భారీ, చిన్న క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను, అగ్నిమాపక, మత్స్యశాఖ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భక్తులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, తహసీల్దార్ రామ్మోహన్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బహ్రెయిన్ యూనియన్ ఆర్థిక సహాయం



**జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన పల్లి గంగరాజం ఇటీవల మరణించడంతో, ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న బహ్రెయిన్ యూనియన్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ. 12,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న బహ్రెయిన్ యూనియన్ సభ్యులకు గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి, అలాగే రమేష్, అంజన్న, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.